నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గుంటూరు పల్నాడు
బుధవారం 18 ఫిబ్రవరి 2026 - పేజీలు 9



# ప్రారంభమైన ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ

- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల పురుష అభ్యర్థులకు అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ
- 8,598 మంది అభ్యర్థులు హాజరు

"గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్: నాగార్జున విశ్వవిద్యాలయంలో ఉన్న 4 వందల మీటర్ల సింథటిక్ ట్రాక్ సిద్ధం చేశారు. ఎంపిక ప్రక్రియ రాత్రి సమయంలోనే చేపట్టనున్నందున ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేశారు. శారీరక కొలతల పరీక్షలు, వైద్య పరీక్షలకు ఇండోర్ బాడ్మింటన్, జిమ్ భవనాలను సిద్ధం చేశారు."

మిగతా 03





## వైభవంగా శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి దివ్య రథోత్సవము

పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో శ్రీ మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవములు

8 లో

## వేసవి నీటి ఎద్దడి ఎక్కడా తలెత్తరాదు

వివరాలు 2 లో

## శంకర్ విలాస్ ఆర్వోబీ నిర్మాణ పనులు నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

వివరాలు 2 లో

# ఉగాది గృహ లక్ష్యాలు పూర్తి చేయాలి

### ఎం.పి.డి.ఓలతో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఆదేశాలు

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ఉగాది నాటికి నిర్దేశిత గృహ లక్ష్యాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. గృహ నిర్మాణం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పనులపై కలెక్టర్ కార్యాలయం నుండి మంగళవారం మండల ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి.ఓలతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లడుతూ ఉగాది నాటికి జిల్లాలో 22,952 గృహాలు పూర్తి చేయాలని లక్ష్యంగా

3 లో



# ప్రాణదాతలుగా సేవలందించడం వల్లే వైద్యులకు అత్యున్నత గౌరవం

- నమ్మకాన్ని కూడా మీ విధినిర్వహణలో భాగంగా మార్చి సేవలందించండి
- గిరిజన, మారుమూల ప్రాంతాల్లో సవాళ్లపై అవగాహన పెంచుకోండి
- లాభాపేక్షతో కాకుండా మానవత్వంతో సేవలందించండి
- మంగళగిరి ఎయిమ్స్ స్నాతకోత్సవంలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్

ప్రతి నాగరికతలో వైద్యులు అత్యున్నత నైతిక స్థానంలో ఉంటారు. ఈ గౌరవం సంపద లేదా హోదా వల్ల కాదు.. వారు జీవితానికి, మరణానికి మధ్య నిలబడి ప్రాణదాతలుగా సేవలందించడం వల్లే సమాజంలో ఈ గౌరవం లభిస్తోందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.



03 పేజీలో

మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి ఎయిమ్స్ లో నిర్వహించిన స్నాతకోత్సవంలో మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ప్రతి ఆసుపత్రి ఆవరణలో ఆందోళన, భయం, బాధ ఉంటాయి. అత్యవసర వార్డులోకి ప్రవేశించే రోగి మీ కళ్లలోకి ఆర్తిగా చూస్తాడు. అప్పుడు మిమ్మల్ని మీరు ఒక ప్రశ్న వేసుకోవాలి: వారు మీ నుంచి నమ్మకం లేదా ప్రేమను కోరుకుంటున్న విషయాన్ని గమనించాలి.

# వేసవి నీటి ఎద్దడి ఎక్కడా తలెత్తరాదు

**– జిల్లా నీరు, పారిశుధ్య కమిటీ సమావేశంలో కలెక్టర్ ఆదేశాలు**



**గుంటూరు, కలెక్టరేట్, మేజర్ న్యూస్:** జిల్లాలో ఎక్కడా వేసవి నీటి ఎద్దడి తలెత్తరాదని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. జిల్లా నీరు, పారిశుధ్య కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లడుతూ వేసవి నీటి ఎద్దడి లేకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ వారీగా నిధుల లభ్యత నివేదిక సమర్పించాలని ఆదేశించారు. గత ఏడాది అంతకంటే ముందు సంవత్సరాలలో జిల్లాలో ఏ మండలాలు, గ్రామాల్లో తాగు నీటి సమస్య వచ్చిందో పరిశీలించి ప్రస్తుతం ఉన్న పరిస్థితిని గమనించాలని అన్నారు. తాగు నీటి ఎద్దడి గ్రామాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. బోరు బావులు మరమ్మతులు 24 గంటల్లో పూర్తి చేయుటకు అవసరమైన విడి భాగాలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. తాడికొండ, మేడికొండూరు తదితర మండలాల నుండి తాగు నీటిపై తరచూ పిర్యాదులు అందుతున్నాయని వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవిలో తాగు నీటి సమస్యపై పిర్యాదులు స్వీకరించుటకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసి ఫోన్ ద్వారా సమాచారం అందిన వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు.జిల్లాలో మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్లు, సామాజిక మరుగుదొడ్లు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో మంజురైన తాగు నీటి సౌకర్యాలను కూడా పూర్తి చేయాలని చెప్పారు. 85 అంగన్వాడీలలో ఇంకా పనులు ప్రారంభం కాకపోవడం పట్ల ప్రశ్నించారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్లు, సామాజిక మరుగుదొడ్లు మార్చి నాటికి పూర్తి చేయుటకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో 155 గ్రామాల్లో ఓ.డి.ఎఫ్ ప్లస్ పనులు పూర్తి చేశామన్నారు. జిల్లాలో 113 స్లో సాండ్ ఫిల్టర్ ల మరమ్మతులకు రూ.13.81 కోట్లు అవసరమని చెప్పారు. 34 స్లో సాండ్ ఫిల్టర్ పనులను రూ.2.67 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించామని అందులో 26 పూర్తి అయ్యాయని తెలిపారు. వేసవి తాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలలో భాగంగా 47 శాతం గ్రామాల్లో సర్వే పూర్తి చేశామన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.పద్మావతి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జి.శ్రీనివాస్, భూగర్భ జలవనరులు శాఖ ఉప సంచాలకులు వి.వందనం తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ల పితామహుడు కర్పూర్ ఠాగూర్

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** భారతదేశంలోమొట్టమొదటిసారిగా బీసీలకు రిజర్వేషన్ కల్పించిన మహనీయుడు కర్పూర్ ఠాగూర్ అని సంఘం నాయకులు కొనియాడారు. మంగళవారం పట్టణంలోని ఎన్జీవో హోం సెంటర్లో బీసీ సంఘ నాయకుడు దుగ్గి భద్రయ్య ఆధ్వర్యంలో కర్పూర్ ఠాగూర్ 38వ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల కోసం తన ముఖ్యమంత్రి పదవిని కూడా త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి కర్పూర ఠాగూర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు పులహరి బానోజీ, చింకా అంకమ్మరావు, కుమ్మరి దస్తగిరి, షేక్ చిన్న షరీఫ్, వీరాటం సైదారావు, మోదుగుల బాబ్జి,గుంటూరు గోవిందు, పల్లపు ధర్మారావు, కంచర్ల శ్రీనివాసరావు,తిరువాయిపాటి అంజి, మంగళ పూరి నాగేశ్వరరావు,పిక్కిలి శివ,ఎర్ర గొర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# శంకర్ విలాస్ ఆర్వోబీ నిర్మాణ పనులు నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**



**గుంటూరు, కలెక్టరేట్, మేజర్ న్యూస్:** శంకర్ విలాస్ రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు నిర్దేశిత కాల పరిమితిలో పూర్తి అయ్యేలా నిర్మాణ కాంట్రాక్ట్ ఏజెన్సీ ని సమన్వయం చేసుకుంటూ ఆర్ అండ్ బి, నగరపాల సంస్థ అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు.మంగళవారం శంకర్ విలాస్ ఆర్వోబి నిర్మాణ పనులను, ఏటుకూరు రోడ్ లోని కంపోస్ట్ యార్డు ను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, నగరపాలక సంస్థ కమిషనర్ మయూర్ అశోక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లర్ల నిర్మాణం, డ్రైనేజీ ల నిర్మాణం తదితర ఇతర నిర్మాణాలు ప్లానింగ్ లో నిర్దేశించిన సమయానికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని నిర్మాణ ఏజెన్సీకి సూచించారు. వర్షాకాలంలో ఇబ్బందులు లేకుండా మే నెల చివరి నాటికి బ్రిడ్జికి ఇరువైపులా డ్రైనేజీల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. నిర్మాణ ప్రాంతంలో అడ్డంగా ఉన్న విద్యుత్ పోల్స్ ను పక్కకు తరలించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. నిర్మాణ ఏజెన్సీకి పనులు సజావుగా నిర్వహించుకునేలా ఆర్ అండ్ బి నగరపాలక సంస్థ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఏటుకూరు రోడ్ లోని కంపోస్ట్ యార్డు లో ఎంఆర్ఎఫ్, విండ్రో, వర్మి కంపోస్ట్ యూనిట్స్, వేస్ట్ రీ సైక్లింగ్ పాయింట్స్, నిర్మాణంలోని గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ (జిటిఎస్) లను పరిశీలించారు. నగరంలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలతో ఏటుకూరు పాయింట్ లో 50 టన్నుల విండ్రో, 35 టన్నుల వర్మి కంపోస్ట్ ని తయారు చేస్తున్నామని, వీటి సామర్థ్యాలను పెంచుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు, వచ్చిన ఎరువును కిచెన్ గార్డెన్ నిర్వహకులు, జిఎంసి పార్క్ లు, డివైడర్లపై మొక్కలుకు వేస్తున్నామని కమిషనర్ కె.మయూర్ అశోక్ జిల్లా కలెక్టర్ కు తెలిపారు. 10 టన్నుల సామర్థ్యం కల్గిన మెటీరియల్ రికవరీ ఫెసిలిటి కేంద్రం (ఎంఆర్ఎఫ్) ద్వారా ప్లాస్టిక్ ని రీ సైక్లింగ్ చేస్తున్నామని, గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ నిర్మాణం పనులు త్వరలోనే పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురానున్నామని కలెక్టర్ కు వివరించారు. వ్యర్థాల నుండి ఎరువు తయారీని మరింతగా పెంచాలన్నారు. ప్రతి రోజు వచ్చే వ్యర్థాలను సమర్ధవంతంగా నిర్వహిస్తే పర్యావరణ హితంగా వ్యర్థాల సమస్యను పరిష్కరించవచ్చున్నారు. వ్యర్థాలను తడి, పొడిగా వేరు చేసి తడి చెత్తతో ఎరువు, పొడి చెత్తని రీ సైక్లింగ్ చేయడం బాగుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె. శ్రీనివాస రావు, నగర పాలక సంస్థ ఎస్ఈ వెంకటేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతి కళ, డిసిపీ సూరజ్ కుమార్, ఏసిపీ రెహ్మాన్, ఈఈలు విష్ణు, వేణు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్, ఆర్ అండ్ బీ, విద్యుత్, శంకర్ విలాస్ ఆర్వోబి నిర్మాణ పనులు నిర్వహిస్తున్న ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# క్రీడాకారులను అభినందించిన కలెక్టర్

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** పవర్ లిఫ్టింగ్ క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అభినందించారు. కర్నూల్ లో ఫిబ్రవరి 13 నుంచి 15 వరకు అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ లోను, హరిద్వార్ లో జనవరి 17 నుంచి 21 వరకు ఇండియన్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన తుపాకుల నాగజ్యోతి, కె. సత్య రామరాజు ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అభినందించారు. మరిన్ని పతకాలు సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఎం.డి.ఖ్రముద్దీన్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# అసెంబ్లీలో వివా విద్యార్థుల సందడి

## ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన

**పెదకాకాని మేజర్ న్యూస్ :** విద్యార్థులకు చట్టసభల పనితీరుపై అవగాహన కల్పించేందుకుగాను ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఏర్పాటు చేయబడ్డ కార్యక్రమంలో వివా విద్యార్థులు పాల్గొన్నారు. ప్రజా సమస్యలపై చర్చలు ఏ విధంగా జరుగుతాయి చట్టాల రూపకల్పన ప్రక్రియ బడ్జెట్ రూపొందించే తీరు అంశాలపై విద్యార్థులు అనేక విషయాలను ఈ సందర్శనలో తెలుసుకున్నారు. సభ విరామ సమయంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వివా విద్యార్థులు వద్దకు వెళ్లి ఆత్మీయంగా పలకరించారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమాధానాలు ఇచ్చారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకొని దేశాభివృద్ధిలో కీలక భాగస్వాములు కావాలని, భావితర నాయకులుగా రూపాంతరం చెందాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.



# ప్రాంగణ ఎంపికల్లో కళ్ళం విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్:** గుంటూరు శివారులోని కళ్ళం హరనాధరెడ్డి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో సత్తా చాటారు. బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న 18 మంది విద్యార్థులు హైదరాబాద్ కు చెందిన మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్స్ లిమిటెడ్ మెయిల్ లో ఉద్యోగాలు సాధించారు. ఎంపికైన వారిలో 13 మంది సివిల్ ఇంజినీరింగ్, ముగ్గురు(3) మెకానికల్ ఇంజినీరింగ్, మరియు ఇద్దరు(2) ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈ ఈఈ) విభాగాలకు చెందినవారు. ఈ విశిష్ట విజయం పరిశ్రమకు అనుగుణమైన శిక్షణ, నైపుణ్య అభివృద్ధి మరియు వృత్తి సిద్ధతపై సంస్థ చూపుతున్న దృఢ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని, కళ్ళం హరనాధరెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కార్యదర్శి డా॥ ఎం. ఉమా శంకర రెడ్డి తెలియచేశారు. ఈ సందర్భంగా కళ్ళం కళాశాల ప్రిన్సిపాల్ డా. బి.ఎస్.బి. రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కళ్ళం భరద్వాజ్, కళ్ళం నవ్య, డీన్, సి. జి. టి. పి. సెల్, డా. పి.ఎల్. మాధవ రావు, అలాగే విభాగాధిపతులు ఎంపికైన విద్యార్థులను అభినందించి, వారి కృషి, పట్టుదలను ప్రశంసించారు.

# ప్రాణదాతలుగా సేవలందించడం వల్లే వైద్యులకు అత్యున్నత గౌరవం





మొదటి పేజీ తరువాయి

మీరు కేవలం మందులను మాత్రమే సూచించడం లేదు, మీరు వారిలో ఆశను చిగురిస్తున్నారు. కోవిడ్-19 సమయంలో ప్రపంచమంతా ఇళ్లకే పరిమితమైనప్పుడు, ప్రాణాలను కాపాడటానికి వైద్యులు ప్రమాదంలో సైతం సేవాభావంతో నడిచారు. వారు కుటుంబాలకు దూరంగా ఐసోలేషన్ వార్డులలో అవిశ్రాంతంగా పనిచేశారు. అందుకే సమాజం వైద్యులను దేవుడి తర్వాత అంతటి వారిగా భావిస్తుంది.

### దినదిన ప్రవర్థమానమై ఎదిగిన ఎయిమ్స్

ఈ రోజు జరుగుతున్నది కేవలం ఒక స్నాతకోత్సవం మాత్రమే కాదు, ఇది ఒక పరిరక్షణ. మీరు ఈ సంస్థలోకి విద్యార్థులుగా ప్రవేశించారు, ఈ రోజు జీవన సంరక్షకులుగా ఇక్కడి నుండి వెళ్తున్నారు. ప్రాంతీయ అసమతుల్యతలను సరిదిద్దే జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థలుగా, అత్యున్నత ప్రమాణాలు కలిగిన కేంద్రాలుగా ఎయిమ్స్ భావించబడుతోంది. ఎయిమ్స్ మంగళగిరి 2015లో అతి సామాన్యంగా ప్రారంభమైంది. నేడు ఇది అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, పీజీ , సూపర్ స్పెషాలిటీ నర్సింగ్, అనుబంధ ఆరోగ్య శాస్త్రాలలో 1,300 మందికి పైగా విద్యార్థులతో ఒక సమగ్ర సంస్థగా ఎదిగింది. మంగళగిరి ఎయిమ్స్ ప్రారంభ సంవత్సరాల్లో కొన్ని పడకల నుంచి నేడు దాదాపు 650 పడకల వరకు, పరిమిత సేవల నుండి ఓపెన్-హార్ట్ సర్జరీలు, కిడ్నీ మార్పిడి, రోబోటిక్ మోకాళ్ల మార్పిడి, అధునాతన ఆంకాలజీ, క్యాథ్ ల్యాబ్‌ల వరకు తమ సేవలను విస్తరించింది. ఈ వృద్ధి కేవలం మౌలిక సదుపాయాల పరంగా మాత్రమే కాదు. ఇది విస్తరిస్తున్న ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతీక. ఇక్కడి నుంచి ఇప్పటివరకు 45 లక్షలకు పైగా ల్యాబ్, డయాగ్నస్టిక్ సేవలు అందించబడ్డాయి. ప్రతి సంఖ్య వెనుక ఒక మానవీయ కథ ఉంది. ఈ సంస్థ బోధన, పరిశోధన, రోగి సంరక్షణ అనే మూడు స్తంభాలపై నిలిచి ఉంది. అయితే, నేడు మీరు నమ్మకం అనే నాలుగో స్తంభాన్ని కూడా చేర్చాలని నేను కోరుకుంటున్నాను.

### మీరు ఈ దేశపు హీరోలు

మీరు ఈ దేశం యొక్క నిజమైన హీరోలు అన్న విషయాన్ని గుర్తుంచుకోండి, సాంకేతికత నానాటికీ మార్పు చెదుతోంది, మీ నైపుణ్యానికి ఏఐ (కృత్రిమ మేధస్సు) సహాయం చేస్తుంది. కానీ వైద్యుడి స్పర్శలోని స్వస్థత శక్తి సాటిలేనిది. కొన్నిసార్లు రోగాన్ని నయం చేసేది కేవలం మందుల ప్రిస్క్రిప్షన్ మాత్రమే కాదు, భరోసా. డబ్బు చెల్లించలేని రోగిని మీరు ఎలా చూస్తారు, నిరక్షరాస్యులకు మీరు ఎలా వివరిస్తారు అనే దానిపై మీరిచ్చే భరోసా ఆధారపడి ఉంటుంది. మీరు ఈ రోజు అందుకునే పట్టా కేవలం వైద్యవిద్య పూర్తి చేసిన సర్టిఫికేట్ కాదు, ఇది నిరంతరం నేర్చుకోవడానికి ఒక లైసెన్స్. డాక్టర్ నేర్చుకోవడం ఆపివేసిన క్షణమే, రోగులు ఇబ్బంది పడతారు. జీవితంలో రెండు ముఖ్యమైన అలవాట్లను అలవర్చుకోండి. క్రమం తప్పకుండా చదవడం, లోతుగా ఆలోచించడం. వినయం అనేది వైద్యుడి గొప్ప లక్షణం. గిరిజన ప్రాంతాలను సందర్శించండి. అక్కడి అనారోగ్య సమస్యలపై దృష్టిసారించండి. మానసిక ఆరోగ్య సవాళ్లను అర్థం చేసుకోండి. వైద్యం అనేది నిరంతర అభ్యాస వృత్తి. ఆరోగ్య సంరక్షణ విధానాన్ని ఏఐ సమూలంగా మార్చేసింది. కానీ, అది రోగి చేతిని పట్టుకోలేదు. సాంకేతికత మానవ మేధస్సుకు సహాయం చేయాలి కానీ శాసించకూడదు.

### విధినిర్వహణలో నైతికత మరువద్దు

సామాజిక మాధ్యమాల పరిశీలన వంటి సవాళ్లు ఉన్నప్పటికీ, మీ నైతిక నిబద్ధతను రక్షించుకోండి. లాభాపేక్షతో ఎప్పుడూ మందులను సూచించకండి, సౌకర్యం కోసం ఎప్పుడూ రాజీ పడకండి. మీ వృత్తి మీ హృదయంలోని మానవత్వాన్ని ప్రతిబింబించేలా ఉండనివ్వండి. ప్రతి డాక్టర్ వెనుక త్యాగం చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రోత్సహించిన మెంటర్ ఉంటారు. ఓటమి అనేది విజయానికి బాట అని గుర్తుంచుకోండి. కష్టాలను అధిగమించే శక్తి మనకు ఉంది. ఎవరూ వెళ్లని మార్గంలో నడిస్తే... మీరు కచ్చితంగా విజయం సాధిస్తారు. మీరు తెల్ల కోటు ధరించినప్పుడు దానిని గౌరవం, క్రమశిక్షణ, అంకితభావంతో స్వీకరించండి. రోగులపై ప్రేమతో సేవలందిస్తూ ముందుకు సాగండి. చిత్తశుద్ధి, వినయంతో స్వస్థత చేకూర్చండని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర, ఆరోగ్య, రసాయన, ఎరువుల శాఖ మంత్రి అనుప్రియ పటేల్, మంగళగిరి ఎయిమ్స్ అధ్యక్షులు మేజర్ జనరల్ డాక్టర్ తపన్ కుమార్ సాహా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అహంతేమ్ శాంతాసింగ్, విశిష్ట అధ్యాపక సభ్యులు, పట్టభద్రులైన వైద్యులు, నర్సులు, ఆరోగ్య సంరక్షణులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ



మొదటి పేజీ తరువాయి

గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ సోమవారం అర్ధరాత్రి 12 గంటల నుంచి ప్రారంభం అయింది. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ సోమవారం అర్ధరాత్రి ఆర్మీ రిక్రూటింగ్ అధికారులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ ఫిబ్రవరి 27వ తేదీ వరకు జరుగుతుంది. సింథటిక్ ట్రాక్ కు ఆనుకుని శారీరక ధారుఢ్య పరీక్షలు, డ్రగ్ పరీక్షలు, అభ్యర్థుల హాజరు, వేచి ఉండు స్థలం, మొబైల్ టాయిలెట్స్ తదితర అవసరమైన ఏర్పాట్లు చేశారు. వైద్య శిబిరాలు, అంబులెన్స్ లు అందుబాటులో పెట్టారు. అత్యవసర మందులు, అత్యవసర సమయంలో అధునాతన వైద్య సేవలు అందుటకు అంబులెన్సులు ఏర్పాటుతో పాటు హృద్రోగ నిపుణులు, ఎముకల నిపుణులను సిద్ధంగా చేశారు. లాబ్ టెక్నీషియన్ సేవలు కూడా అందుబాటులో ఉంచుతున్నారు. పారిశుధ్య నిర్వహణకు తగిన సిబ్బందిని ఏర్పాటు చేశారు. ముందస్తు చర్యగా అగ్నిమాపక శకటాలు సిద్ధంగా పెట్టారు. పోలీస్ బందోబస్తు, అవసరమైన చోట బారికేడింగ్ ఏర్పాటు చేశారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పురుష అభ్యర్థులకు నిర్దేశించిన ర్యాలీ అని ఆర్మీ రిక్రూటింగ్ డైరెక్టర్ కల్నల్ రజత్ సువర్ణ చెప్పారు . మొత్తం 8,598 మంది అభ్యర్థులు పాల్గొంటున్నారని అన్నారు. అభ్యర్థులు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. అగ్నివీర్ జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లరికల్/ స్టోర్ కీపర్, ట్రేడ్స్ మెన్ తదితర విభాగాలలో 10వ తరగతి, 8వ తరగతి విభాగాలలో అగ్నివీర్ రిక్రూట్మెంట్ జరుగుతుందని చెప్పారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ వివిధ దశలలో జరుగుతుందని చెప్పారు. మొదటగా నాగార్జున విశ్వవిద్యాలయంలో గల సింథటిక్ ట్రాక్ పై 1.60 కిలో మీటర్ల పరుగు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాత్రి 2 నుండి ఉదయం 5 గంటల వరకు పరుగు పరీక్షలు జరుగుతాయని, ఈ సమయంలో అంతరాయం లేని విద్యుత్ అవశ్యం అన్నారు. అభ్యర్థులు స్పైక్ షూ లేదా కనీసం సాధారణ షూ ధరించడం మంచిదని కోరారు. తరువాత శారీరక పరీక్షలలో భాగంగా పుల్ అప్స్, జిగ్ జాగ్, 9 అడుగుల లాంగ్ జంప్ తదితర అంశాలలో పరీక్షించి అందులో ఎంపికైన వారికి ఎత్తు, బరువు తదితర శారీరక కొలతల పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. అందులో ఎంపికైన వారికి పేరాగ్రాఫ్ రాయించడం జరుగుతుందన్నారు. అనంతరం డ్రగ్ పరీక్షలు, మెడికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. అభ్యర్థులు వారికి నిర్దేశించిన సమయంలో రిక్రూట్మెంట్ ప్రదేశానికి చేరుకోవాలని చెప్పారు. పరుగు ప్రక్రియ అర్ధ రాత్రి 12 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. అభ్యర్థుల శరీరంపై ఎక్కడా ఐదు సెంటిమీటర్లు మించి టాటూలు ఉండరాదని, అయితే గిరిజన తెగలకు మాత్రం వారి ఆచారాల మేరకు వెసులుబాటు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. తుది పరీక్షలలోఎంపికైన అభ్యర్థులకు రెండు, మూడు నెలల తర్వాత సులభ మెడికల్ పరీక్షలు నిర్వహించి, నియామకం చేయడం జరుగుతుందని చెప్పారు. ఎంపికైన అభ్యర్థులకు వారు రిజిస్టర్ చేసుకున్న ఇ - మెయిల్ కు నియామక ఉత్తర్వులు పంపించడం జరుగుతుందన్నారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారిని సమన్వయ అధికారిగా నియమించారు.

# ఉగాది గృహ లక్ష్యాలు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి



ఉందన్నారు. దీనిని పూర్తి చేయుటకు మున్సిపల్ కమిషనర్ లు, మండల ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి.ఓలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. రోజు వారి, వారం వారీగా లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, ఉపాధి హామీలో 95 రోజులు చేసుకునే అవకాశం ఉందని అన్నారు. బిల్లుల చెల్లింపు వెంటనే జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులకు స్పష్టంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇళ్ళ నిర్మాణాన్ని మధ్యలో ఆపి వెళ్ళిన కాంట్రాక్టర్ లు ఉంటే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణం వలన ఒక లబ్ధిదారుకు సొంత ఇంటి కల నెరవేరుతుందని గ్రహించాలని, అందులో సంతృప్తి పొందాలని హితబోధ చేశారు. పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ లోనూ వివిధ విభాగాలలో ప్రజల అభిప్రాయాలు సానుకూలంగా కొన్ని మండలాల్లో కనిపించడం లేదని వాటిని తక్షణం చక్కదిద్దుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారులతో సక్రమంగా ప్రవర్తించడం, సరైన మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. పి.యం.ఏ.వై 2.0 క్రింద యూనిట్ ఖరీదు రూ.2.50 లక్షలతో 1755 గృహాలు మంజూరు చేయడం జరిగిందని ,వాటిలో 262 మాత్రమే ప్రారంభించారని, మిగిలినవి వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.

### ఉపాధి హామీ పనులు పూర్తి చేయాలి..

మంజూరైన ఉపాధి హామీ పనులు మార్చి 31 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పనుల్లో రాజీ పడరాదని స్పష్టం చేశారు. ఎం.పి.డి.ఓ లు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనులను పూర్తి చేయడం సంబంధిత ఇంజనీర్లదే బాధ్యత అని స్పష్టం చేశారు. అన్ని మండలాల్లో మంజూరు చేసిన వ్యక్తిగత, సామాజిక మరుగుదొడ్లు, అంగన్వాడీ కేంద్రాలలో తాగు నీటి సౌకర్యాలు కల్పన ఫిబ్రవరి 28 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. చేబ్రోలు, దుగ్గిరాల, తెనాలి మండలాల్లో ప్రగతి బాగా మెరుగు పడాలని స్పష్టం చేశారు. గ్రామ స్థాయి పారిశుధ్య కమిటీల సమావేశం తరచూ పెట్టాలని తద్వారా గ్రామ పారిశుధ్యంపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంటి పన్ను వసూలు చేయాలని సూచించారు. స్వచ్ఛ రథాలు అన్ని మండలాల్లో ప్రారంభించాలన్నారు. గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జె.వి.ఎస్.ఆర్.కె ప్రసాద్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లోను, ఫిరంగిపురం, ప్రత్తిపాడు, కొల్లిపర, తాడికొండ, కాకుమాను, పెదనందిపాడు, గుంటూరు మండలాల్లో ప్రగతి మెరుగు పడాలని అన్నారు. బి.సి, ఎస్.సి లబ్ధిదారులకు రూ.50 వేలు, ఎస్.టి లబ్ధిదారులకు రూ.75 వేలు అదనపు సహాయం అందించడం జరిగిందని చెప్పారు. అన్ని పథకాల కింద గృహాలకు చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. గృహ నిర్మాణ దశలను త్వరగా పూర్తి చేయడం ద్వారా ప్రగతి పొందవచ్చని చెప్పారు. ఉపాధి హామీ కింద 2.88 లక్షల పని దినాలు కల్పించవచ్చని అన్నారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం మార్చి 31తో ముగుస్తుందని, ఏప్రిల్ 1వ తేదీ నుండి జి రామ్ జి పథకం ప్రారంభం అవుతుందన్నారు. ఉపాధి హామీ పథకం మార్చి 31తో ముగుస్తుండటం వలన పనులు విధిగా మార్చి 31 నాటికి పూర్తి కావాల్సిందేనని చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జి.శ్రీనివాస్, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ విలాస్ ఆర్వోబీ నిర్మాణ పనులు నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** శంకర్ విలాస్ రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు నిర్దేశిత కాల పరిమితిలో పూర్తి అయ్యేలా నిర్మాణ కాంట్రాక్ట్ ఏజెన్సీ ని సమన్వయం చేసుకుంటూ ఆర్ అండ్ బి, నగరపాల సంస్థ అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. మంగళవారం శంకర్ విలాస్ ఆర్వోబి నిర్మాణ పనులను, ఏటుకూరు రోడ్ లోని కంపోస్ట్ యార్డు ను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, నగరపాలక సంస్థ కమిషనర్ మయూర్ అశోక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లర్ల నిర్మాణం, డ్రైనేజీ ల నిర్మాణం తదితర ఇతర నిర్మాణాలు ప్లానింగ్ లో నిర్దేశించిన సమయానికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని నిర్మాణ ఏజెన్సీకి సూచించారు. వర్షాకాలంలో ఇబ్బందులు లేకుండా మే నెల చివరి నాటికి బ్రిడ్జికి ఇరువైపులా డ్రైనేజీల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. నిర్మాణ ప్రాంతంలో అడ్డంగా ఉన్న విద్యుత్ పోల్స్ ను పక్కకు తరలించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. నిర్మాణ ఏజెన్సీకి పనులు సజావుగా నిర్వహించుకునేలా ఆర్ అండ్ బి నగరపాలక సంస్థ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఏటుకూరు రోడ్ లోని కంపోస్ట్ యార్డు లో ఎంఆర్ఎఫ్, విండ్రో, వర్మి కంపోస్ట్ యూనిట్స్, వేస్ట్ రీ సైక్లింగ్ పాయింట్స్, నిర్మాణంలోని గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ (జిటిఎస్) లను పరిశీలించారు. నగరంలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలతో ఏటుకూరు పాయింట్ లో 50 టన్నుల విండ్రో, 35 టన్నుల వర్మి కంపోస్ట్ ని తయారు చేస్తున్నామని, వీటి సామర్ధ్యాలను పెంచుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు, వచ్చిన ఎరువును కిచెన్ గార్డెన్ నిర్వహకులు, జిఎంసి పార్క్ లు, డివైడర్లపై మొక్కలుకు వేస్తున్నామని కమిషనర్ కె.మయూర్ అశోక్ జిల్లా కలెక్టర్ కు తెలిపారు. 10 టన్నుల సామర్థ్యం కల్గిన మెటీరియల్ రికవరీ ఫెసిలిటి కేంద్రం (ఎంఆర్ఎఫ్) ద్వారా ప్లాస్టిక్ ని రీ సైక్లింగ్ చేస్తున్నామని, గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ నిర్మాణం పనులు త్వరలోనే పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురానున్నామని కలెక్టర్ కు వివరించారు. వ్యర్థాల నుండి ఎరువు తయారీని మరింతగా పెంచాలన్నారు. ప్రతి రోజు వచ్చే వ్యర్దాలను సమర్దవంతంగా నిర్వహిస్తే పర్యావరణ హితంగా వ్యర్థాల సమస్యను పరిష్కరించవచ్చున్నారు. వ్యర్థాలను తడి, పొడిగా వేరు చేసి తడి చెత్తతో ఎరువు, పొడి చెత్తని రీ సైక్లింగ్ చేయడం బాగుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె. శ్రీనివాస రావు, నగర పాలక సంస్థ ఎస్ఈ వెంకటేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతి కళ, డిసిపీ సూరజ్ కుమార్, ఏసిపీ రెహ్మాన్, ఈఈలు విష్ణు, వేణు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్, ఆర్ అండ్ బీ, విద్యుత్, శంకర్ విలాస్ ఆర్వోబి నిర్మాణ పనులు నిర్వహిస్తున్న ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ





**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా ఆరోగ్య సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. మూడవ సచివాలయం పరిధిలో సిహెచ్ఓ అనుపమ ఆధ్వర్యంలో ఏఎన్ఎం అనూష కుమారి, ఆశా కార్యకర్తలు కలిసి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. సంవత్సరం నుంచి మూడు సంవత్సరాల్లో చిన్నారులకు మాత్రను పొడిచేసి అందించాలని సిహెచ్ఓ అనుపమన్నారు. నాలుగు సంవత్సరాల నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పక అందించాలని ఆమె కోరారు. ఏఎన్ఎం అనూష కుమారి విద్యార్థులకు నులుపులు మాత్రలు అందించారు. 75 తాళ్లూరు పిహెచ్సి పరిధిలో విద్యార్థులకు పాఠశాలలకు వెళ్లి డాక్టర్ వలిగొండ రెడ్డి ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలు విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పరిశుద్ధ సుఫియా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం



**తెనాలి, మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ ఆంధ్ర పారిస్ తెనాలి డిస్టిక్ గవర్నర్ అఫీషియల్ విజిట్ కార్యక్రమంలో రోటరీ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ సోమవరపు ఎంఎం వెంకట రామ్ ప్రసాద్ పాల్గొన్నారు. కార్యక్రమం అధ్యక్షులు రావి కృష్ణ మోహన్ (చిన్ని) అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న 3150 డిస్టిక్ గవర్నర్ ఎస్వీ రాంప్రసాద్, విశిష్ట అతిథి గాఅసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, కార్యదర్శి దేవరపల్లి సాగర్ బాబు పాల్గొని రోటరీ క్లబ్ యొక్క సేవా కార్యక్రమాలని, విశిష్టతని తెలియజేశారు. రోటరీ క్లబ్ లో మెంబర్ గా మాదల భాను ప్రసాద్, రాజా, ప్రవీణ్ కుమార్ చేరారు. విశిష్ట సేవలు అందించిన చిల్డ్రన్స్ డాక్టర్ ఆవులు చక్రవర్తి, గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేస్తున్న పల్లికొండ రవికుమార్, వీరమల్ల మనిషా లకు ఒకేషనల్ ఎక్సెలెంట్ అవార్డ్స్ ప్రధానం చేయడం జరిగింది. గవర్నర్ రాంప్రసాద్ మాట్లాడుతూ రోటరీ 1905 స్థాపింపబడి నేడు 14,500 క్లబ్బులతో లక్షలాది మెంబర్స్ తో ఎన్నో సేవా కార్యక్రమాలకు మిలియన్ డాలర్స్ చొప్పున ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోలియో నిర్మూలనకు రోటరీ సహకారం ఎంతో ఉంది అని తెలియజేశారు. అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్ మాట్లాడుతూ రోటరీది రవి అస్తమించని సామ్రాజ్యం అని నిత్యం రోటరీ సేవ కార్యక్రమం జరుగుతూనే ఉంటుందని. రోటరీ క్యాన్సర్ నిర్మూలనపై దృష్టి సాధించిందని తెలియజేశారు. అధ్యక్షుడు రావి కృష్ణ మోహన్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ సభ్యులు కాక ముందు నుండే సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉన్నామని, ఇప్పుడు ఈ క్లబ్ నుండి సేవ కార్యక్రమాలు చేయటం, కొత్త సభ్యులను చేర్చుకోవడం క్లబ్బుని ముందంజలో ఉంచడానికి ప్రయత్నస్తామని తెలియజేశారు. కార్యదర్శి దేవరపల్లి సాగరబాబు కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు ధన్యవాదాలు తెలియజేచారు. కార్యక్రమంలో సభ్యులు చైర్ కోగంటి రోహిత్, డైరెక్టర్ లు గోగినేని సునీల్, ఆవుల దశరథ రామయ్య, మహేష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# బోన్ క్యాన్సర్‌తో పోరాడుతున్న విద్యార్థికి రామకృష్ణ గురుకుల పాఠశాల చేయూత





**రెంటచింతల మేజర్ న్యూస్:** విద్యాలయం అంటే కేవలం చదువు మాత్రమే కాదు, కష్టసమయంలో నిలబడే కుటుంబం కూడా అనే విషయాన్ని మరోసారి నిరూపించింది రామకృష్ణ గురుకుల పాఠశాల యాజమాన్యం. రామకృష్ణ గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి సంతోష్ నాయక్ బోన్ క్యాన్సర్‌తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం యాజమాన్యానికి తెలిసిన వెంటనే పాఠశాల స్పందించింది. తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల యాజమాన్యం కలిసి సహాయహస్తం చాచి లక్ష రూపాయలను విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు. సంతోష్ నాయక్ తండ్రి కూడా వికలాంగుడు కావడంతో కుటుంబ పరిస్థితి మరింత విషాదకరంగా మారింది. ఈ కష్టకాలంలో పాఠశాల కుటుంబం చూపిన సహకారం ఆదర్శప్రాయంగా నిలిచింది. అదే విధంగా, సంతోష్ నాయక్ చికిత్స కోసం సహృదయంతో విరాళాలు ఇవ్వదలచిన వారు క్రింది నంబర్‌ను సంప్రదించగలరు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9949211081 బాలుడి ఆరోగ్యం మెరుగుపడి త్వరగా కోలుకోవాలని స్కూల్ ప్రెసిడెంట్ ఆత్మకూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థికి పీహెచ్‌డీ




**గుంటూరు మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజిక్స్ విభాగానికి చెందిన సూరగాని సురేష్ అనే విద్యార్థికి తమ యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగంలో మంగళవారం పీహెచ్‌డీ పట్టా అందించిందని ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ " స్టడీ ఆఫ్ స్ట్రక్చరల్, థర్మల్, ఆప్టికల్, మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ క్యారక్టెరిస్టిక్స్ ఆఫ్ ఎల్ఐ2వో-- జీఈవో2--ఎస్ఐవో2 గ్లాస్ సిరామిక్స్ -- ఫీసిబుల్ డైఎలక్ట్రిక్ మెటీరియల్స్" అనే అంశంపై విద్యార్థి పరిశోధన చేశారని తెలియజేశారు. ఈ విద్యార్థికి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజిక్స్ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చేరెడ్డి తిరుపతయ్య గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈ పరిశోధనలో అభివృద్ధి చేసిన గ్లాస్ సిరామిక్ పదార్థాలు ఆధునిక డైఎలక్ట్రిక్ మెటీరియల్స్‌గా, సాలిడ్ స్టేట్ ఎలక్ట్రోలైట్స్‌గా ఉపయోగపడే విశేష సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, వైర్‌లెస్ కమ్యూనికేషన్, హై ఫ్రీక్వెన్సీ సర్క్యూట్లు, నెక్ట్స్ జనరేషన్ బ్యాటరీల తయారీలో వీటి వినియోగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని వివరించారు. ప్రస్తుతం ఈయన గుంటూరులోని విజ్ఞాన్స్ నిరుల ఇంజినీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారని తెలియజేసారు. డాక్టరేట్ పొందిన సూరగాని సురేష్‌ను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

# మున్సిపల్ కార్యాలయం భవన నిర్మాణానికి శంకుస్థాపన



శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్న కూటమి నాయకులు, అధికారులు

**దాచేపల్లి, మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా దాచేపల్లి మున్సిపల్ నూతన కార్యాలయం భవన నిర్మాణానికి మంగళవారం అధికారులు, కూటమి నాయకులు భూమి పూజ నిర్వహించి శంఖు స్థాపన చేశారు. దాచేపల్లి పట్టణంలోని 5వ వార్డు లోని ప్రభుత్వ స్థలం లో కార్యాలయం నూతన భవనం నిర్మాణం చేపట్టేందుకు స్థానిక శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అంగీకరించడం తో నిర్మాణ పనులు చేపట్టేందుకు ముందుగా జంగిల్ క్లియరెన్స్ కోసం అధికారులు, కూటమి నాయకులు కొబ్బరి కాయలు కొట్టి భూమి పూజ చేసినట్లు తెలిసింది. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ శ్రీనివాసరావు, దాచేపల్లి సిఐ పొన్నూరు భాస్కర్, తెదేపా సీనియర్ నాయకులు తోట వెంకటేశ్వర్లు, అక్కినపల్లి బాలయ్య, పగడాల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# సి బి ఎస్ ఐ 10 వ తరగతి పరీక్షలు ప్రారంభం

## -ప్రిన్సిపాల్ మల్లిఖార్జున శాస్త్రి



**దాచేపల్లి, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వ విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు మంగళవారం నుంచి ప్రారంభమైనట్లు పల్నాడు జిల్లా దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని నడికుడి దుర్గా పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ మల్లిఖార్జున శాస్త్రి తెలిపారు. దుర్గా పబ్లిక్ స్కూల్ పరీక్షా కేంద్రం లో తంగెడ భవ్య సిబిఎస్ఇ స్కూల్, బ్రహ్మణపల్లి గీతిక సిబిఎస్ఇ స్కూల్ ల నుండి 100 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. మంగళవారం నుండి ప్రారంభమైన పరీక్షలు మార్చి 9వ తేదీ వరకు జరుగుతాయని ఆయన తెలిపారు. ప్రత్యేక పర్యవేక్షణ అధికారి పరీక్షలను పర్యవేక్షిస్తారని, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షల నిర్వహణకు పూర్తి స్థాయి భద్రత ఏర్పాటు చేపట్టినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. దేశ వ్యాప్తంగా సిబిఎస్ఇ 10,12 వ తరగతుల పరీక్షలకు సుమారు 30 లక్షల మంది విద్యార్థులు హాజరవుతున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు.

# వైభవంగా మల్లేశ్వరుని దివ్య రథోత్సవం

## పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులు







**మంగళగిరి, మేజర్ న్యూస్:** శివరాత్రి పర్వదినోత్సవంలో కీలక ఘట్టమైన దివ్య రథోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. మంగళగిరి పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం (శివాలయం) నుండి స్వామి వారి రథోత్సవం సాయంత్రం 4 గంటలకు బయలుదేరింది. గంగా భ్రమరాంబ సమేతుడైన మల్లేశ్వర స్వామి వారు రథంపై భక్తులకు దర్శనమిచ్చారు. శివాలయం వద్ద ప్రారంభమైన రథోత్సవం గాలిగోపురం మెయిన్ బజార్ మీదుగా, మిద్దె సెంటర్ కు తిరిగి అదే మార్గంలో శివాలయం వద్దకు చేరుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగి మల్లేశ్వరుని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మంగళగిరి జనసేన పార్టీ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, మంగళగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి తదితరులు రథోత్సవంలో పాల్గొన్నారు. డీఎస్పీ మురళీకృష్ణ శాంతిభద్రతల ఏర్పాట్లను పర్యవేక్షించారు. పలువురు దాతలు భక్తులకు సేవలందించారు.

## పెండింగ్ లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి : జింకల చెన్నయ్య



**మాచర్ల మేజర్ న్యూస్ :** పెండింగ్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16 నుండి ఏపీ వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక (జే.ఏ.సి) ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం ఆ సంఘం నాయకులు పట్టణంలో విధులు బహిష్కరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు జింకల చెన్నయ్య, పి.రాజసాగర్ రెడ్డి, ఎస్ బ్రహ్మేశ్వర రావు, బి రామకృష్ణ, ఇ.వెంకటేశ్వర్లు, బి.కొండలరావు మాట్లాడుతూ జి.ఓ నెంబర్ 36ను వెంటనే అమలుచేసి, 2019 నుంచి 2024 వరకూ పెండింగ్ లో వున్న వేతనాలతోపాటు, మధ్యంతర భృతి ఇవ్వాలని, ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యుటీ సీలింగ్ విధించి2 లక్షలు మాత్రమే చెల్లిస్తున్నారని, గ్రాట్యుటీ చట్ట ప్రకారం చెల్లింపు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల వలె రిటైర్మెంట్ 62 సంవత్సరాల నిబంధనను సహకార సంఘాలలో పనిచేసే ఉద్యోగులకు కూడా వర్తింపచేయాలని, 2019 తరువాత సహకార సంఘాలలో చేరిన ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేసి, జి.ఒ నెం.36 అమలు అమలతో పాటు జేఏసీ తలపెట్టిన డిమాండ్లను అన్ని నెరవేర్చాలని వారు కోరారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోటప్పకొండ తిరుణాల ఘన విజయం: ఎమ్మెల్యే చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం లోని కోటప్పకొండ తిరుణాల అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు మీడియా సమన్వయంతో ఘనవిజయం సాధించారని తెలిపారు. నరసరావుపేట టీడీపీ పార్టీ కార్యాలయం నందు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ఈ సంవత్సరం తిరుణాల సందర్భంగా భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగిందని పేర్కొన్నారు. మొత్తం సుమారు 27 లక్షల మంది భక్తులు తిరుణాలకి హాజరైనట్లు తెలిపారు. అందులో దాదాపు 2.20 లక్షల మంది స్వామివారి దర్శనం చేసుకున్నారని వివరించారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం కోటప్పకొండ ఆలయం ఆదాయం కూడా పెరిగింది న్నారు. తిరుణాలు విజయవంతంగా నిర్వహించడం లో కృషి చేసిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల జిల్లా ఎస్పీ బీ కృష్ణారావు మరియు అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి మరియు సహకరించిన ప్రజలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం తీసుకున్న చర్యలు సత్ఫలితాలిచ్చాయని, ఎలాంటి పెద్ద అంతరాయాలు లేకుండా కార్యక్రమాలు పూర్తయ్యాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో ఉమ్మడి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి యువత ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి



**తాడికొండ మేజర్ న్యూస్:** నేటి యువత విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి అనగాని సత్య కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం నాడు జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా తాడికొండ నియోజకవర్గంలోని తుళ్లూరు మండలం మందడం గ్రామం లో ఉన్న ప్రభుత్వ హైస్కూల్ నందు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం వేడుకలు కు ముఖ్యఅతిథిగా హాజరైన వైద్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, నేటి యువత విద్యార్థులు పౌష్టికాహార లోపం, రక్తహీనత లోపం లేకుండా ఉండేందుకు ప్రతి విద్యార్థి నులిపురుగులను నిర్మూలించుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ ఆల్బెండజోల్ మాత్రలను ప్రతి ఒక్క విద్యార్థి వేసుకొని నులిపురుగుల నిర్మూలించుకొని మానసికంగా దృఢంగా ఉండాలని ఆయన అన్నారు. అనంతరం తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నేటి యువత దృఢంగా బలిష్టంగా మానసిక దృక్పథంతో బలంగా ఉంటే దేశం అభివృద్ధి పథంలో నిలుస్తుందని దానికి విద్యార్థులు ఆరోగ్యపై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు,విద్యార్థులు,కూటమి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



**మంగళగిరి, మేజర్ న్యూస్:** నగరంలోని వీవర్స్ కాలనీ నగరపాలక సంస్థ హైస్కూల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఇందిరానగర్ యూపీహెచ్సీ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు హాజరై విద్యార్థులకు మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పోతినేని శ్రీనివాస రావు మాట్లాడుతూ... ప్రభుత్వం ఆరోగ్యవంతమైన సమాజం కోసం, పిల్లల మంచి ఆరోగ్యం కోసం నులిపురుగుల నిర్మూలనకు దేశవ్యాప్తంగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేపట్టిందన్నారు. చిన్నపిల్లలు రక్తహీనత, నీరసం, కడుపునొప్పి, వాంతులు, వికారం వంటి సమస్యల బారిన పడుతున్నారన్నారు. పిల్లల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రభుత్వం కార్యక్రమం చేపట్టిందన్నారు. మాత్రలు పంపిణీ చేయడంతో పాటు విద్యార్థులు భోజనానికి ముందు, టాయిలెట్స్ కు వెళ్ళిన తర్వాత చేతులు శుభ్రపరచుకోవటం వంటి ఆరోగ్య సూత్రాలను హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ అనూష పిల్లలకు తెలియజేయడం అభినందనీయమన్నారు. హైస్కూల్లో ఎనిమిది వందల మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారన్నారు. విద్యార్థులు వైద్యుల సూచనలను, ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి సమాజం గౌరవించే వ్యక్తులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఏఎంఓ డాక్టర్ సుజాత, హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఏ శ్రీమన్నారాయణ, హైస్కూల్ హెచ్ఎం కొంకటేశ్వరరావు, హెల్త్ సెంటర్, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిడుగురాళ్లలో క్షయ వ్యాధి వారోత్సవాలలో డాక్టర్ మాధవి లత



**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్:** ఫిబ్రవరి 17 నుండి 23 వరకు క్షయ వ్యాధి నివారణ వారోత్సవాలు జరుపుకుంటున్నామని డాక్టర్ మాధవి లత అన్నారు. ఈ సందర్భంగా, లెప్రసీ, ఎయిడ్స్, క్షయ శాఖ జిల్లా అధికారి పిడుగురాళ్ళ పట్టణం ప్రభుత్వ హాస్పిటల్ లో ఆమె క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పేషెంట్లకు క్షయ వ్యాధి గురించి అవగాహన కల్పిస్తూ, క్షయ వ్యాధి ( టీబీ) ప్రధానంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుందన్నారు. దీని ప్రధాన లక్షణాలు 3 వారాల కంటే ఎక్కువ కాలం ఉండే దగ్గు, కఫంలో రక్తం పడడం, రాత్రిపూట విపరీతమైన చెమటలు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, ఛాతీ నొప్పి ఇవి సాధారణంగా నెమ్మదిగా మొదలై తీవ్రమవుతాయన్నారు. క్షయ వ్యాధి దీర్ఘకాలిక దగ్గు 3 వారాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం నిరంతరంగా దగ్గు రావడం, తరచుగా కఫంతో కూడిన దగ్గు లేదా రక్తం పడడం జరుగుతుందన్నారు. ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, జ్వరం, రాత్రి చెమటలు సాధారణంగా సాయంత్రం సమయంలో జ్వరం రావడం, రాత్రిపూట బాగా చెమటలు పట్టడం, విపరీతమైన అలసట, నీరసం,ఆకలి బరువు తగ్గడం ఆకలి మందగించడం, ఆకస్మికంగా బరువు తగ్గడం. క్షయ ఊపిరితిత్తుల నుండి ఇతర శరీర భాగాలకు వ్యాపిస్తే, ఆ ప్రాంతాన్ని బట్టి లక్షణాలు మారుతాయిని అన్నారు. టీబీ వలనా ఎముకల నిరంతరశీ నొప్పి, వాపు, కదలికలో ఇబ్బంది. చర్మంపై దద్దుర్లు, గడ్డలు, పూతలు, తీవ్రమైన తలనొప్పి, మెడ బిగుతుగా మారడం జరుగుతుందన్నారు. ఎప్పుడు వైద్యుడిని సంప్రదించాలి? పైన పేర్కొన్న లక్షణాలు ముఖ్యంగా 3 వారాలకు పైగా దగ్గు, జ్వరం, బరువు తగ్గడం) ఉంటే, ఆలస్యం చేయకుండా వెంటనే వైద్య పరీక్షలు (కఫం, ఛాతీ ఎక్స్-రే) చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమాదేవి, సూపర్వైజర్ ఎస్ అరుణ, సిహెచ్ అర్జున్, ఎన్ రవి, పిహెచ్సి వైద్య సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్:** ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 10వ తేదీ నుండి ఆగస్టు 10 (రెండు రౌండ్లు) న ఆల్బెండజోల్ మాత్రలను ప్రభుత్వ హాస్పిటల్ లో,అంగన్వాడి పాఠశాలల ద్వారా అందజేస్తారని లెనిన్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు మేరీ శ్రీకళ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక సంవత్సరం వయసు నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు, యుక్తవయస్సులో ఉన్నవారికి ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలను అందజేస్తామన్నారు. నులి పురుగుల వల్ల కలిగే రక్తహీనత, పోషకాహార లోపాన్ని నివారించి, పిల్లల ఆరోగ్యం, చదువును మెరుగుపరచడానికి సహాయపడుతుందన్నారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రలు చిన్న పిల్లలకు ద్రవరూపంలో లేదా మాత్రను పొడి చేసి, పెద్దవారికి నేరుగా మింగే విధంగా ఇవ్వబడుతుంద న్నారు. 6,264 మంది పిల్లలకు గాను 5,989 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేయడం జరిగిందని అన్నారు. నులి పురుగుల వల్ల కలిగే రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక, మానసిక ఎదుగుదల లోపాలను నివారిస్తుందన్నారు. పరిశుభ్రమైన నీటిని తాగడం, ఆహారానికి ముందు, మరుగుదొడ్డి వాడిన తర్వాత చేతులు సబ్బుతో కడుక్కోవడం, చెప్పులు ధరించడం, గోళ్లను కత్తిరించుకోవడం,పరాన్నజీవి పురుగుల ఇన్ఫెక్షన్ల వల్ల కలిగే నష్టాలపై అవగాహన పెంచడం, ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం డాక్టర్ మాధవి లత అన్నారు.



## వినుకొండ పట్టణంలో వంద పడకల వైద్యశాల కావాలని కలెక్టర్కు వినతి పత్రం అందించిన ఉలవపూడి రాము



**వినుకొండ మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వినుకొండ పట్టణ సమితి నాయకుల బృందం మంగళవారం ఉదయం 11 గంటలకు వినుకొండ విజిట్ కు విచ్చేసిన పల్నాడు జిల్లా కలెక్టర్ ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో. సిపిఐ వినుకొండ పట్టణ సమితి నాయకులు కలిసి ఆమెకు వినతి పత్రాన్ని ఇవ్వటం జరిగింది వినతి పత్రంలో రాసిన విషయాలన్నీ పల్నాడు జిల్లా కలెక్టర్ కి వినుకొండ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము వివరిస్తూ వినుకొండ లో వంద పడకల ప్రభుత్వ వైద్యశాలను నిర్మించాలని అనేక సంవత్సరాలుగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరాటం చేస్తుందని గత ప్రభుత్వం ఎన్ఎస్పి కాలనీలో నాలుగున్నర ఎకరాలు భూమిని ప్రభుత్వ వైద్యశాలకు కేటాయించారని పత్రికలను చదివి ఉన్నామని అక్కడ 100 పడకల ప్రభుత్వ వైద్యశాల వెంటనే నిర్మించాలని వినుకొండ నియోజకవర్గం ప్రజల పక్షాన ఆయన కలెక్టర్ ని కోరారు అదేవిధంగా వినుకొండలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పనిచేసే పర్మినెంట్ డాక్టర్లను వెంటనే కేటాయించాలని వినుకొండ చుట్టుపక్కల 40 కిలోమీటర్లు పైబడి ఈ ప్రభుత్వ వైద్యశాలకు పేద వర్గాల ప్రజలు ప్రైవేటు వైద్యం కొనుక్కోలేని వారందరూ ఈ హాస్పిటల్ కి వస్తారని చిన్న చిన్న సమస్యలకు కూడా. నరసరావుపేట. గుంటూరు కు రిఫర్ చేస్తున్నారని అదేంది అని అడుగుతే ఇది 30 పడకల వైద్యశాల కనుక ఇక్కడ కావాల్సిన వైద్య పరికరాలు లెవ్వని పెద్ద డాక్టర్లు అక్కడ ఉంటారు కనుక అక్కడికి రిఫర్ చేస్తున్నాము అని చెప్తున్నారు దురదృష్టకరమైన విషయం ఏంటంటే వినుకొండ రాయలసీమకు ముఖద్వారంగా ఉండటంతో వేలాది వాహనాలు విజయవాడ. వైపు నుండి రాయలసీమకు ఇటునుండి అటు రాకపోకల మధ్య వినకొండలో నిత్యం యాక్సిడెంట్లు జరుగుతూ ఉన్నాయి రక్తం మడుగులో ఉన్న వారిని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొస్తే ఇక్కడ జరిగే వైద్యం ఏందయ్యా అంటే కొంచెం ట్రెంజర్ పోసి దూది పెట్టి కట్టు కట్టి నరసరావుపేట గుంటూరుకు రిఫర్ చేస్తూ ఉన్నారు ఈ లోపు ఆ బాధితుల పరిస్థితి ఏంటో ఒకసారి ఆలోచించాలని చిన్నచిన్న వైద్యానికి కూడా నరసరావుపేట గుంటూరు రిఫర్ చేస్తూ ఉన్నారని ఎవరో ఒకరు ప్రశ్నిస్తే ఇది చిన్న హాస్పిటల్ కనుక ఇక్కడ ఇంతే వైద్యం అందుతుందని వారు చెబుతూ వస్తున్నారు కావున వినుకొండ ప్రజల పట్ల దయవుంచి వెంటనే వినుకొండ కి వంద పడకల ప్రభుత్వ వైద్యశాలను నియమించాలని అదేవిధంగా ఉన్న హాస్పిటల్లో పర్మనెంట్ డాక్టర్లను నియమించాలని భారత కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల పక్షాన తమరు కోరుతుందని రాము. కలెక్టర్ కి అన్ని విషయాలను వివరించారు స్పందించిన కలెక్టర్ ప్రభుత్వ వైద్యశాలకి వెళ్తున్నాని అన్ని విషయాలను పరిశీలిస్తానని కలెక్టర్ చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో చీరాల అంజయ్య. షేక్ మస్తాన్ అలియాస్ కొబ్బరి బొండాల కిషోర్. షేక్ నజీర్. దుర్గారెడ్డి. తోట నరసింహారావు. బొట్టు శీను. నర్రా వెంకటరత్నం. సత్యానందం. ఇబ్రహీం తదితరులు ఉన్నారు.

## వృద్ధుల అనుభవాలు నేటి తరానికి ఆదర్శం




**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** వృద్ధుల అనుభవాలు నేటి తరానికి ఆదర్శమని, వృద్ధుల ఆకలి తీర్చే ప్రయత్నంలో ప్రతివారు భాగస్వాములు కావాలని జన చైతన్య సమితి ప్రతినిధి కొరబండి ప్రవీణ్ అన్నారు. బాపట్లలోని రోమన్ క్యాథలిక్ మిషన్ దేవాలయ విచారణ గురువులు ఫాదర్ పెట్ల మరియదాసు పుట్టినరోజు సందర్భంగా పెద్దకూరపాడు జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మరియదాసు కుటుంబీకుల సహకారంతో మంగళవారం పట్టణం లోని ఆదరణ అనాధ వృద్ధుల శరణాలయంలో అన్నదానాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ వృద్ధుల అనుభవాలను కుటుంబ సభ్యులు తెలుసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని అన్నారు. ఏదో ఒక రోజు ప్రతి ఒక్కరు వృద్ధాప్య దశకు చేరుకుంటారని అన్నారు. ఈకార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు. ముందుగా ఫాదర్ మరియదాసు జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

## సీఎం పర్యటన నిమిత్తం ముందస్తు పరిశీలన చేసిన పల్నాడు జిల్లా కలెక్టర్



**వినుకొండ మేజర్ న్యూస్ :** అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్ కృతిక శుక్లా ఫిబ్రవరి 21 న పట్టణంలో జరగనున్న స్వచ్ఛంద - స్వర్ణంధ్రా కార్యక్రమంలో పాల్గొననున్న సిఎం చంద్రబాబు వినుకొండ ఫిబ్రవరి 21 శనివారం నాడు పట్టణంలో జరగనున్న స్వచ్ఛంద - స్వర్ణంధ్రా కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా జూనియర్ కళాశాల లోని హెలిప్యాడ్ స్థలాన్ని, ఎన్ ఎస్ పి కాలనీ గ్రౌండ్ లో జరగనున్న సభాస్థలి, ప్రభుత్వ వైద్యశాల లో జరగనున్న స్వచ్ఛంద - స్వర్ణంధ్రా కార్యక్రమ పరిశరాలను పరిశీలించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధులత, రెవెన్యూ, పోలీస్, ఆరోగ్య శాఖ, విద్యుత్, పురపాలక శాఖ అధికారులతో పాటు పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## యాదవ జాతి ఐక్యత, అభివృద్ధికి కృషి చేస్తా

**- ఆలా అనంతరామయ్య యాదవ్**

**అఖిల భారత యాదవ మహాసభ ఏపీ యువజన అధ్యక్షుడిగా ఎన్నిక**




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** యాదవ సామాజిక వర్గ ఐక్యతకు, సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అఖిల భారత యాదవ మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన యువజన అధ్యక్షులు ఆలా అనంతరామయ్య యాదవ్ పిలుపునిచ్చారు. విజయవాడ కానూరులో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చింకా నారాయణరావు యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అనంతరామయ్య యాదవ్‌ను రాష్ట్ర యువజన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహాసభ మాజీ ఉపాధ్యక్షులు వెంకట సత్యనారాయణ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆలా అనంతరామయ్య యాదవ్ మాట్లాడుతూ తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తూ త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటించి గ్రామ స్థాయి నుండి బలమైన సంఘ నిర్మాణాన్ని చేపడతామని తెలిపారు. పేద, మధ్యతరగతి యాదవ విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ అందించి, వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. యాదవ జాతి సంక్షేమం కోసం 'యాదవ భవన్' నిర్మాణం విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 'యాదవ హాస్టల్' ఏర్పాటుకు ప్రభుత్వంలోని యాదవ ప్రజా ప్రతినిధుల ద్వారా కృషి చేస్తామని పేర్కొన్నారు. యాదవులకు ఎక్కడ, ఏ సమస్య ఎదురైనా సంఘం తరపున ముందుండి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఎంబీఏ పట్టభద్రుడైన అనంతరామయ్య యాదవ్ నియామకం పట్ల యాదవ సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. విద్యావంతుడైన యువ నాయకత్వంలో మహాసభ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## హజ్ హౌస్ విశ్వాసానికి ప్రతీక

- అమరావతిలో పది ఎకరాల్లో నిర్మించండి
- కడపలో హజ్ హౌస్ ను మైనారిటీల కాంపిటేటివ్ శిక్షణకు ఉపయోగించండి
- 2024 ముందు హజ్ వెళ్లిన వారికీ సబ్సిడీ అందించండి
- ఎల్ ఓ హజ్ యాత్రికులకు లక్ష కేటాయించినందుకు ధన్యవాదాలు
- అసెంబ్లీలో మైనారిటీల కోసం గళం వినిపించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు మేజర్ న్యూస్ :** మైనారిటీల సంక్షేమం, అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోన్న గుంటూరు తూర్పు శాసనసభ్యులు, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అసెంబ్లీ వేదికగా హజ్ యాత్రికుల భద్రత, సౌకర్యాలపై గళం వినిపించారు. మంగళవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు. తమ జీవిత కాలంలో హజ్ యాత్రకు ఒక్కసారైనా వెళ్లాలనే సంకల్పం మైనారిటీలదని చెప్పారు. హజ్ యాత్రకు వెళ్లే వారి ఆశలకు మద్దతుగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒక్కొక్కరి లక్ష రూపాయలు అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే నసీర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్లిన 544 మందికి ఒక్కొక్కొరి లక్ష రూపాయలు మంజూరు చేయడం మంచి విషయమని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హజ్ హౌస్ నిర్మించిన ఘనత చంద్రబాబు నాయుడుదేనన్నారు. 2014 రూ.13 కోట్లతో 52 అడుగుల విస్తీర్ణంలో కడపలో హజ్ హౌస్ నిర్మించారని, అయితే గత వైసీపీ ప్రభుత్వం కరోనా సమయంలో ఆ భవనాన్ని ఉపయోగించుకుందని తెలిపారు. అనంతరం భవనాన్ని పూర్తి నిర్లక్ష్యం చేసిందని వివరించారు. ఈ క్రమంలో మైనారిటీ విద్యార్థులు కాంపిటేటివ్ పరీక్షల కోసం కడపలో హజ్ హౌస్ ఉపయోగించాలని కోరారు. అమరావతి రాజధాని ప్రాంతంలో హజ్ హౌస్ నిర్మాణం చేపట్టాలని, దీని కోసం పది ఎకరాల స్థలం కేటాయించాలని విన్నవించారు. దీంతోపాటు ఇస్లామిక్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. 2024 ముందు హజ్ యాత్రకు వెళ్లిన వారికి అప్పటి వైసీపీ ప్రభుత్వం కనీసం సబ్సిడీ కూడా ఇవ్వలేదని, ఒక్కొక్కరికి రూ.60 వేలు అందించాల్సి ఉందని తెలిపారు. వెంటనే ఈ నిధులు కూడా విడుదలయ్యేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

## విద్యార్థిని విద్యార్థులతో పార్లమెంటు నమూనా

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** బాలల రక్షణ బాలల హక్కుల ప్రచారంలో భాగంగా బాలల పార్లమెంట్ నమూనా ఏర్పాటు చేయటం జరిగినదని కాన్వెంట్ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ కోఆర్డినేటర్ సిస్టర్ విద్య తెలిపారు. తాడేపల్లి మండలంలోని వడ్డేశ్వరం గ్రామంలో మంగళవారం 30 మంది బాల బాలికలతో పార్లమెంట్ గ్రూపును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి సమాజం పట్ల ప్రభుత్వ విధానాలపై బాలలకు అవగాహన కల్పించేందుకు 12 మందితో బాల బాలికలతో మంత్రివర్గ శీ ఏర్పాటు చేశారు. బాధ్యతలు విధులు తెలిపి వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. చిన్నప్పటినుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవటానికి సమాజ సేవ చేయడానికి ఈ నమూనా సహకరిస్తుందని ఈ సమావేశంలో పాల్గొన్న మరో అతిథి పి అనిల్ కుమార్ తెలిపారు. పిల్లలు మొబైల్ ఫోన్కు దూరంగా ఉండాలని సలహానిఇచ్చారు. ఈ కార్యక్రమంలో 49 మంది బాల బాలికలు గ్రామ పెద్దలు గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సేవ సిబ్బంది మరియు అత్తోట పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి వినతి



**ముప్పాళ్ళ,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మాదల గ్రామంలో 1952లో నిర్మించిన ప్రధాన ప్రభుత్వ పాఠశాలకు ప్రస్తుతం మూడు వైపులా ప్రహరీ గోడ నిర్మాణం పూర్తిచేసుకుంది. తూర్పు వైపున ప్రహరీ గోడకు విధులు లేకపోవడంతో నిర్మాణం నిలిచిపోయింది. దీంతో పశువులు,ఇతర జంతువులు పాఠశాలలోకి ప్రవేశిస్తున్నాయని, ఈ తూర్పు వైపు ఉన్న ఒక్క గోడ కూడా నిర్మిస్తే పాఠశాలకు ఇబ్బందే లేకుండా ఉంటుందని ప్రధాన ఉపాధ్యాయులు జి శ్రీనివాసరావు కోరుతున్నారు. ఈ మేరకు ఆయన మండల పరిషత్ గ్రాంట్ నుండి తూ. 2 లక్షల నిధులు మంజూరు చేయాలని ఎంపీపీ కళ్ళం వీర భాస్కర్ రెడ్డికి ఆయన వినతిపత్రం అందజేశారు.

## ద్విచక్రవాహనంపై నగరంలో పర్యటించిన ఎస్పీ



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా ఎస్పీ వకుళ్ జిందల్ మంగళవారం ద్విచక్ర వాహనంపై నగరంలో పర్యటించారు. గుంటూరు ఈస్ట్ ట్రాఫిక్ సిఐ ఆకుల అశోక్ కుమార్ బైక్ పై వెనుక కూర్చొని సిటీలో ట్రాఫిక్ సమస్యలు ఉన్న ప్రాంతాల్లో పర్యటించారు. బస్టాండు, కంకరగుంట, ఆర్యూబీ, డొంకరోడ్ మూడు వంతెనల వద్ద ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. అవర్షాలు పడిన సమయంలో మురుగు నీరు చేరి ఆర్యూబీల వద్ద వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కార్పోరేషన్ అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కారిస్తాశీ అన్నారు. వాహనదారులు అందరూ హెల్మెట్ వాడుకోవాలని అవగాహన కార్యక్రమం చేస్తాశీ. తర్వాత హెల్మెట్ ధరించని వాహనదారులపై ఫైన్ వేయటం జరుగుతుంది. వాట్సప్ లో ఈ చలనా ఏపీకే లింక్ లు వస్తున్నాయి. వాటిని ఎవరూ ఓపెన్ చెయ్యకండి,నష్టపోకండి, దానివలన ఫోన్ లో ఉన్న ప్రతి విషయం వారికి వెళుతుంది. ప అనుమానంగా ఉన్న లింకులను తమ ఫోనుల్లో ఇన్ స్టాల్ చేయవద్దు అని ఎస్పీ సూచించారు.

## హామీ పనులపై సామాజిక తనిఖీలు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని 25 గ్రామాలలో పంచాయతీరాజ్ పనులు వేతన దారులతో చేయించిన పగలపై సామాజిక తనకి ప్రారంభం కానందుని ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ తనిఖీ లో వారు గుర్తించిన అభియోగాలు గ్రామసభ లలో చదివి గ్రామసభ అభిప్రాయాలు తీసుకోని తద్వారా మండల ప్రజావేదిక లో తెలియజేస్తారు. మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం వారికి సంబంధించిన అన్ని పనులకు సంబంధించిన వివరాలను సామాజిక పనికి బృందం సేకరించి ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ తీర్మానాల చేసి అనంతరం మండల స్థాయి బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. మండల వ్యాప్తంగా 1866 పనులకు గాను రూ. 16,70,77,535 నిధులు వెచ్చించామని , వీటిలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 88 పనులకు రూ.3,32,95,132 లు,వేతన దారులు చేసిన పనులు 1778 కాగా వాటి విలువ రూ.13,37,82,404 ల నిధుల వినియోగించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో స్టేట్ రిసోర్స్ పర్సన్ తులసి నాయక్, ఇన్చార్జి ఏపిడి వెంకట్ నారాయణ, డిఆర్పీలు ఎఫ్ఏలు ఇతర శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## ఆకుకూరల సంఘం సభ్యునికి ఆర్థిక చేయూత



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** ఆకుకూరల సంఘం సభ్యులు గాదె కృష్ణారావు కుటుంబానికి సంఘం బాసటగా నిలిచింది. పొత్తూరు నాయుడుపేట గ్రామానికి చెందిన కృష్ణారావు ఆకుకూరల వ్యాపారం చేస్తూ ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా ఆకుకూరల సంఘం అధ్యక్షులు చిమటా వెంకటశివరావు మంగళవారం మృతుని భార్య రమాదేవికి రూ.60 వేలు ఆర్థిక సాయం అందజేశారు. సంఘం గౌరవ అధ్యక్షులు సాదు సాంబశివరావు (శివ) సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు శివరావు తెలిపారు.

## పొన్నూరు పుర ప్రజలకు కమిషనర్ విజ్ఞప్తి



**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు మున్సిపాలిటీ కమిషనర్ పేరుతో వస్తున్న ఫేక్ కాల్స్కి ఎవరూ స్పందించవద్దని, అపరిచిత వ్యక్తులు పంపిన QR కోడ్లను స్కాన్ చేయవద్దని కమిషనర్ రమేష్ బాబు సోమవారం తెలిపారు. మున్సిపాలిటీ నుంచి ప్రజలకు ఎటువంటి QR కోడ్ స్కానర్లు లేదా చెల్లింపుల కోసం QR కోడ్లు అందుబాటులో ఉంచబడవన్నారు. ఇటువంటి కాల్స్ లేదా సందేశాలు పూర్తిగ మోసపూరితమైనవి అని అన్నారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## చిన్న సాంబయ్య మృతి పార్టీకి తీరని లోటు

**- మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి**



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలం మొర్జంపాడు గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకులు ఆడక చిన్న సాంబయ్య మృతి పార్టీకి తీరని లోటు అని గురజాల మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి అన్నారు. మంగళవారం మొర్జంపాడు గ్రామంలో చిన్న సాంబయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. పార్టీపరంగా చిన్న సాంబయ్య కుటుంబాన్ని ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాచవరం మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా చిన్న సాంబయ్య చిత్రపటానికి కాసు మహేష్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జువ్విన బోయిన శివ యాదవ్, జిల్లా కార్యదర్శి జిలుగు వెంకట నరసింహారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మేడగం రాఘవరెడ్డి, ఎంపీటీసీ ముంగి మంగమ్మ,మాజీ ఎంపిటిసి అడక పెద్ద సాంబయ్య, మాచవరం గ్రామపంచాయతీ సర్పంచ్ రాగిడి నరేష్, వైసిపి నాయకులు కార్యకర్తలు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## జాతీయ క్రిమినాశక దినోత్సవం విజయవంతం



**మాచవరం మేజర్ న్యూస్ :** జాతీయ క్రిమినాశక దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మాచవరం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో విద్యార్థులకు క్రిమినాశక ఔషధం ఆల్బెండాజోల్ 400 మి.గ్రా పంపిణీ చేయబడింది. 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు అర్ధ గోళి (½ టాబ్లెట్), 2 సంవత్సరాల పైబడిన పిల్లలకు పూర్తి గోళి (1 టాబ్లెట్) ఇవ్వబడింది. ఈ ఔషధం పూర్తిగా సురక్షితమైనది. పిల్లల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైనది అని వైద్య అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 94% మంది పిల్లలు ఆల్బెండాజోల్ ఔషధాన్ని తీసుకున్నారు. ఏదైనా కారణాల వల్ల ఔషధం తీసుకోలేని విద్యార్థుల కోసం ఫిబ్రవరి 24, మంగళవారం నాడు మళ్లీ మాప్-అప్ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డా॥ ఎస్. ప్రసాదరావు, డా॥ జె. అన్వేష్, డా॥ ఎం. నష్రీన్ పాల్గొన్నారు. పీహెచ్‌సీ సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు సక్రియంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని, మిగిలిన విద్యార్థులు తప్పకుండా ఔషధం తీసుకోవాలని వైద్య, విద్యా శాఖ అధికారులు తెలిపారు.

# చిన్ననాటి నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

### చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిస్టర్ విద్య




**మంగళగిరి మేజర్ న్యూస్ :** బాల బాలికలు చిన్ననాటి నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిస్టర్ విద్య అన్నారు. గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ లో భాగంగా మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి వడ్డేశ్వరంలో మంగళవారం బాల బాలికలతో బాలల పార్లమెంట్ గ్రూప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చేయండి ప్రొటెక్షన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సిస్టర్ విద్య మాట్లాడుతూ... బాలల రక్షణ, బాలల హక్కుల ప్రచారం కోసం పాలలతో పార్లమెంటు ఏర్పాటు గ్రూపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామ అభివృద్ధి కోసం, ప్రభుత్వ పరిపాలన విధానం పై అవగాహన కల్పించి ఆసక్తి కలిగిన 12 మందితో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నుకోబడిన మంత్రులకు బాధ్యతలు, విధుల గురించి తెలియజేసి వారి చేత ప్రమాణం స్వీకారం చేయించినట్లు తెలిపారు. బాల బాలికలు సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని, సమాజంలోని సమస్యలను గుర్తించి ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే విధంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. తుళ్లూరు మండల కమ్యూనిటీ ఫెసిలిటేటర్ పి అనిల్ కుమార్ మాట్లాడుతూ... బాల బాలికలను చిన్ననాటి నుంచే సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తులుగా తయారు చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఇటువంటి నవ సమాజ నిర్మాణానికి గుడ్ షెఫర్డ్ సిస్టర్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. పిల్లలు బడిలో గాని బడి బయట గాని ఎదుర్కొనే ప్రతి విషయాన్ని దాచి పెట్టకుండా ముందుగా తమ తల్లిదండ్రులకు చెప్పాలని సూచించారు. నేటి టెక్నాలజీ ప్రపంచంలో అనేక సోషల్ మీడియా యాప్స్ అందుబాటులో ఉన్నందున మోసపూరిత ప్రకటనలు, అపరచితులతో చాటింగ్ వంటి వాటికీ లోను కాకూడదని హెచ్చరించారు. తల్లిదండ్రులు బ్యాంకు లావాదేవీలు మొబైల్ ఫోన్ ద్వారా నిర్వహిస్తున్నందున పిల్లలు మొబైల్ ఫోన్ను ఎంత తక్కువగా ఉపయోగిస్తే అంత భద్రంగా ఉంటారని, సైబర్ క్రైమ్ ల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా పొరపాటున సైబర్ క్రైమ్ బారిన పడితే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది అత్తోట పోతురాజు, బాల బాలికలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు కూటమి ప్రభుత్వం అండ

**- జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్**

**- వేతన పెంపును హర్షిస్తూ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్ ను సత్కరించిన గ్రీన్ అంబాసిడర్లు**



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పారిశుధ్య కార్మికులు నిజమైన సేవకులని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్ అన్నారు. ఇంటి నుండి చెత్త సేకరించే గ్రీన్ అంబాసిడర్ల ను తెలుగుదేశం పార్టీ హాయంలో ప్రతి 1000 మందికి ఒకరి చొప్పున నియమించి తడి,పొడి చెత్తను వేరుగా సేకరించి గ్రామాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తే అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం గ్రీన్ అంబాసిడర్ల సంక్షేమాన్ని విస్మరించిందని వేతన పెంపు కోసం వారు చేసిన పోరాటాలను సైతం లెక్క చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి తమ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత 6000 ఉన్న గ్రీన్ అంబాసిడర్ల వేతనాన్ని ప్రస్తుత శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ చొరవతో పదివేలకు పెంచి వారి కుటుంబాల్లో వెలుగులు నింపిందన్నారు... వేతన పెంపును హర్షిస్తూ పెదకూరపాడు పంచాయతీలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లు తమకు ఉద్యోగాలు కల్పించిన మాజీ మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమళ్ల రమేష్ ను శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.. గ్రీన్ అంబాసిడర్ లు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. వారి వెంట నేతలు కంచర్ల సుధాకర్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మక్కెన సాగర్, తెలుగు యువత నాయకుడు పెనుముచ్చు రమేష్ తదితరులు వున్నారు.

## రెండు కుటుంబాల మధ్య "మురుగు" వివాదం

**- ఎనిమిది మంది వ్యక్తులుపై బైండొవర్**

**ముప్పాళ్ళ మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని మాదల గ్రామంలో రెండు కుటుంబాల మధ్య, వారి ఇళ్ల ముందు నుండి పారే చిన్న మురికి నీటి కాలువ విషయంలో పదేపదే గొడవ పడుతున్న నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా పోలీసు చర్యలు తీసుకున్నామని ఎస్ ఐ అనిల్ మంగళవారం తెలిపారు. ఈ సంఘటనకి సంబంధించి రెండు కుటుంబాలకు చెందిన మొత్తం 8 మంది వ్యక్తులను సత్ప్రవర్తన నిమిత్తం మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, మండల తహసీల్దార్ ఎదుట హాజరుపరచగా, ప్రతి ఒక్కరిని 12 నెలల కాలపరిమితితో రూ.లక్ష విలువైన వ్యక్తిగత బాండ్‌పై బైండోవర్ చేయడమైనది. బైండోవర్ షరతుల ప్రకారం, నిర్దేశించిన ఒక సంవత్సర కాలవ్యవధిలో శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడినా, షరతులను ఉల్లంఘించిన పక్షంలో, ప్రతి ఒక్కరు రూ.లక్ష జరిమానా చెల్లించవలసి ఉంటుంది. ప్రజలు గ్రామంలో శాంతి భద్రతలను కాపాడుతూ పరస్పర సహకారంతో వ్యవహరించాలని ఎస్.ఐ పి.అనిల్ సూచించారు.

## ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తల్లి నివాసంలో చోరీ



**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తల్లి ప్రమీల నివాసంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో దుండగులు ఇంట్లోకి ప్రవేశించి బీరువా పగలగొట్టి 50 సవర్ల బంగారం 10 కిలోల వెండి లక్ష రూపాయలు నగదు అపహరించినట్లు పోలీసులు తెలిపారు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గుంటూరు నుండి క్లూస్ టీం రప్పించి ఆధారాలు సేకరించారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## 30 న తెనాలి రానున్న ఉపాధి పరిరక్షణ యాత్ర

**బహిరంగ సభలో ప్రసంగించనున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రెడ్డి**



**తెనాలి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి చేపట్టిన ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర శుక్రవారం తెనాలి చేరుకుంటుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు తెలిపారు. స్థానిక మారిసుపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నీరుకారుస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర కంటే పార్టీ అధ్యక్షులు షర్మిల అనంతపురం నుంచి శ్రీకాకుళం వరకు పాదయాత్ర చేపట్టిందన్నారు. ఈ నెల 20 న ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర తెనాలి చేరుకుంటుందన్నారు. తెనాలిలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు బహిరంగ సభ జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. తెనాలి నియోజకవర్గం రైతు సోదరులు, పరిసర ప్రాంత రైతులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో గుంటూరు టౌన్ అధ్యక్షులు ఖలీల్,తెనాలి టౌన్ ప్రెసిడెంట్ పొన్నూరు నాగ సూర్య శేశి ధర్, గుంటూరు జిల్లా జనరల్ సెక్రటరీ యన్నం శెట్టి శివరామకృష్ణ ప్రసాద్, తెనాలి టౌన్ ఉపాధ్యక్షులు గుర్రపు ద్వారక శ్రీనివాస్, పెనుగొండ శివకుమార్, భీమా రమేష్, కే కోటేశ్వరరావు, వై శంకర్ రావు, ఏ కృష్ణ, ఎస్ సుబ్బారావు, ఎన్ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి దివ్య రథోత్సవము

**- శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారములో శ్రీ భ్రమరాంబ అమ్మవారు**





**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో శ్రీ మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవముల మంగళవారం శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి గా భక్తులు దర్శించుకున్నారు. ఉదయం గం. 5.00 లకు సుప్రభాతసేవ, మహా హారతులతో మొదలై శ్రీ స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు జరిగాయి. మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవములలో భాగముగా మంగళవారం సా॥ 4.00ల నుండి ఆలయ బలిహరణ, రథోత్సవ బలిహరణ జరిగినవి. శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల దివ్య రథోత్సవము ప్రత్యేక పూల అలంకరణతో మేళతాళములు, బ్యాండ్ మేళము మధ్య 20 మంది మహిళలచే భోనాలు నృత్య ప్రదర్శన, 15 కేరళ వాయ్యిదములతో ప్రదర్శనలు, 10 మంది మహిళలతో సౌండ్ సిస్టమ్‌తో కలిపి మేళ తాళములతో కోయి నృత్య ప్రదర్శనకు (కొమ్ములతో) ప్రత్యేక ప్రదర్శన నడుమ అత్యంత వైభవోపేతముగా రథోత్సవము జరిగింది. రథోత్సవము వెంట ఈతచెట్టు, పాములు తదితర బాణాసంచా ప్రదర్శన భక్తులను, గ్రామస్తులను అకట్టుకున్నది. పెదకాకాని గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామి వారి దివ్య రథోత్సవమున శ్రీ స్వామి, అమ్మవార్లను విశేషముగా భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారని ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమారు, పాలకమండలి ఛైర్మన్ కోసూరు పూర్ణచంద్రరావు, ధర్మకర్తలమండలి సభ్యులు తెలిపారు. బుధవారము శ్రీ స్వామి, అమ్మ వార్ల తెప్పోత్సవము బుధవారము మధ్యాహ్నం గం. 4.00 నుండి శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల తెప్పోత్సవము అత్యంత వైభోవోపేతముగా వివిధ శాఖల సహాకారముతో ఆలయ ఉత్తర భాగము గల తటాకం నందు నిర్వహించబడునని, తెప్పోత్సవము నంధు సాంస్కృతిక కార్యక్రమములు శ్రీ ప్రణవం ఆర్ట్స్ అకాడమీ, విజయవాడ వారిచే కూచిపూడి నృత్యము శ్రీ నాగరాజు కోలాటం భజన మండలి, కంకిపాడు వారిచే కోలాటం జరుగునని, కావున అధిక సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు శ్రీ స్వామి, అమ్మవార్ల తెప్పొత్సము నందు పాల్గొన్ని కార్యక్రమము జయప్రదం చేయవలసినదిగా ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమారు, పాలకమండలి ఛైర్మన్ కోసూరు పూర్ణచంద్రరావు, ధర్మకర్తలమండలి సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేసినారు.







# రక్షణ రంగ పరిశోధనలకు అధిక ప్రాధాన్యం

**- క్వాంటమ్ నావిగేషన్ సిస్టం అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టండి**
**- డీఆర్డీవో ఛైర్మన్ డాక్టర్ ఎస్వీ కామత్**



**మంగళగిరి మేజర్ న్యూస్ :** రక్షణ రంగ పరిశోధనలకు అధిక ప్రాధాన్యం కల్పించడంతోపాటు క్వాంటమ్ నావిగేషన్ సిస్టం అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని డీఆర్డీవో ఛైర్మన్ డాక్టర్ ఎస్వీ కామత్ అన్నారు. అమరావతి ఎస్ఆర్ఎం విద్యా సంస్థల గ్రూప్ రీసెర్చ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆచార్య డి నారాయణరావు పర్యవేక్షణలో ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ పరిశోధక అధ్యాపక బృందంతో మంగళవారం ఆయన ప్రత్యేకంగా సమావేశమై రీసెర్చ్ ప్రాజెక్టులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆధ్యాపక బృందం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన పలు రీసెర్చ్ ప్రాజెక్టులపై సానుకూలంగా స్పందించి వర్సిటీ ప్రొఫెసర్లను అభినందించారు. సమగ్ర పరిశోధనలకు నిలయమైన యూనివర్సిటీగా ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీని తీర్చిదిద్దే లక్ష్యంతో ఉన్నామని ఆచార్య నారాయణరావు, వైస్ ఛాన్సలర్ ఆచార్య సతీష్ కుమార్ వివరించారు. ఆనంతరం యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ పి. సత్యనారాయణన్ అధ్యక్షతన జరిగిన అధ్యాపక బృంద సమావేశంలో పలువురు ప్రొఫెసర్లు తమ పరిశోధక ప్రాజెక్టుల గురించి డీఆర్డీవో ఛైర్మన్ కామత్ కు వివరించారు. జీపిఎస్ అవసరం లేకుండా జామింగ్ లేదా స్పూఫింగ్ కు గురికాని క్యాంటమ్ నావిగేషన్ సిస్టమ్ అభివృద్ధిపై డాక్టర్ జతీస్ కుమార్ దాస్ బృందం వివరించింది. అదేవిధంగా క్వాంటమ్ సెన్సార్ల అభివృద్ధి పైనా పరిశోధనల గురించి వివరించారు. స్పందించిన డాక్టర్ కామత్ క్యాంటమ్ నేవిగేషన్ సిస్టమ్ కు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆదరణ పెరిగిందనీ, రక్షణ రంగాలు కూడా దీని కోసం ఎదురు చూస్తున్నాయని పేర్కొంటూ ఈ దిశలో ఎస్ఆర్ ఎం వర్సిటీ క్యాంటమ్ నేవిగేషన్ సిస్టం పై పరిశోధనలు చేయడం అభినందనీయమన్నారు. క్షిపణుల కోసం హై ఎనర్జీ మెటీరియల్స్ అభివృద్ధిపై దృష్టి సారించి డీఆర్డీవో శాస్త్రవేత్తల సహకారం తీసుకోవాలని వర్సిటీ రీసెర్చ్ డీన్ ఆచార్య రంజిత్ కు సూచించారు. తీవ్ర ఉష్ణోగ్రత ఆనువర్తనాల కోసం సోడియం అయాన్ బ్యాటరీల అభివృద్ధిపై వివరించిన డాక్టర్ సుర్జీత్ సాహును కూడా ఛైర్మన్ అభినందించారు. ఎత్తు ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో మైనస్ 30 డిగ్రీల వాతావరణ పరిస్థితుల్లో కూడా పనిచేసి సోడియం అయాన్ బ్యాటరీలను అభివృద్ధి చేయాలని సూచించారు. సాలెడ్ ప్రొపెల్లెంట్స్ ఆరోగ్యాన్ని పర్యవేక్షించే స్మార్ట్ ఫైబర్ సెన్సార్లపై ప్రొఫెసర్ మంగళమ్ పల్లి కిరణ్ ప్రదర్శిచిన రీసెర్చ్ ప్రాజెక్టు పైనా డీఆర్డీవో ఛైర్మన్ ఆసక్తి కనబరిచారు. రీసెర్చ్ ప్రాజెక్టులకు అవసరమైన సహకారం కోసం డీఆర్ డీవో ప్రయోగశాల డైరెక్టర్ ను సంప్రదించాలని డాక్టర్ కామత్ వర్సిటీ బృందానికి సూచించారు.భారత్ రక్షణ రంగంలో అభివృద్ధి సాధించాలంటే పరిశోధక విద్యాసంస్థలు, పరిశ్రమలు, అంకుర సంస్థలు కలిసి పనిచేసే నూతన జాతీయ నమూనా అవసరమని డాక్టర్ కామత్ అభిప్రాయపడ్డారు. సైబర్ సెక్యూరిటీ, అన్మెన్డ్ ఏరియల్ వెహికల్స్, స్పేస్ సెట్యుయేషనల్ ఆవేర్నెస్, క్వాంటం కంప్యూటింగ్ వంటి రంగాలపై డీఆర్ డీవో ప్రత్యేకంగా దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. ఏపీ ఎస్ఆర్ఎం. యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్ మాట్లాడుతూ... తమ విశ్వవిద్యాలయాన్ని కృత్రిమ మేధ, గ్రీన్ హైడ్రోజన్ వంటి రంగాల్లో ప్రపంచ స్థాయి యూనివర్సిటీగా అభివృద్ధి చేయనున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ పరిశోధక ఆధ్యాపకులు ఆచార్య వినోద్ కుమార్, డాక్టర్ పార్థసారథి, డాక్టర్ సుజిత్ కల్లూర్, డాక్టర్ మహష్ రవ్వ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో చేర్పిద్దాం... చదివిద్దాం



**మంగళగిరి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ బడుల్లో అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులుంటారని, ఉచిత పుస్తకాలు, యూనిఫాం, ఆర్థిక చేయూత, పాఠశాల భవనాలు, బెంచీలు, కంప్యూటర్ విద్య తదితర అన్ని సకల సౌకర్యాలు, వసతులతో ఉంటుందని పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ బడుల్లో చదివిద్దామని కెఎల్ యూనివర్శిటీ ఏఐ&డీఎస్ విభాగం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి.జోనితిన్ తల్లిదండ్రులకు సూచించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్-5 ప్రత్యేక శిబిరంలో భాగంగా మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరులో మంగళవారం ప్రభుత్వ బడుల్లో చేర్పిద్దాం... చదివిద్దాం... అనే అంశంపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థుల గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కనీస వసతులులేని ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఖర్చులు చేయటంకంటే ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బాగుంటుందని విభాగాధిపతి డాక్టర్ ప్రభాకర్ సూచించారు. ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్ సమన్వయకర్తగా వ్యవహరించగా వాలంటీర్లను స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ తదితరులు అభినందించారు.

# శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి రూ.1,01116 ల విరాళం

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట ఇస్సాపాలెం లోని ప్రముఖ ప్రసిద్ధిగాం చిన శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణం నిమిత్తం మంగళవారం ఇస్సపాలెం గ్రామస్తులు కంచరగుంట నారాయణ ధర్మపత్ని సామ్రాజ్యం జ్ఞాపకార్థం వారి కుమారులు కోటేశ్వరరావు ధర్మపత్ని భూలక్ష్మి, రెండవ కుమారుడు శివ నాగేశ్వరరావు ధర్మపత్ని పార్వతి రూ. 1,01,116/- ల నగదుని ఆలయ కార్యనిర్వహణాధికారిని నల్లబోతు మాధవి కి అందజేశారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి నల్లబోతు మాధవి మాట్లాడుతూ ఆలయ పునః నిర్మాణానికి తమ వంతు సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బండమూరి చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

## వినుకొండ నియోజకవర్గంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించనున్న వైయస్ షర్మిల



**వినుకొండ మేటర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గం, శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామంలోని కళామందిర్ సెంటర్‌లో ఫిబ్రవరి 19వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రచ్చ బండ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్, వినుకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బోయపాటి రామాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమానికి వైఎస్ షర్మిల రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఉపాధి హామీ పథకం పరిరక్షణలో భాగంగా ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరును మార్చి, 60:40 నిష్పత్తిలో నిధుల విడుదల విధానాన్ని అమలు చేస్తూ రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నదని విమర్శించారు. దీనివల్ల కార్మికులకు వేతనాల చెల్లింపులో ఆలస్యం, పనుల ఆమోద ప్రక్రియలో ఆటంకాలు వంటి సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఉపాధి హామీ కార్మికుల హక్కుల పరిరక్షణ, పెండింగ్ బకాయిల తక్షణ చెల్లింపులు, నిధుల పూర్తిస్థాయి విడుదల వంటి అంశాలపై చర్చించి ప్రజాభిప్రాయాలను సేకరించడమే ఈ రచ్చ బండ కార్యక్రమం లక్ష్యమని వెల్లడించారు. కావున వినుకొండ నియోజకవర్గ ప్రజలు, ఉపాధి హామీ కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి రెడ్డిబోయిన ప్రసన్నకుమార్, జిల్లా అసంఘటిత కార్మిక సంఘం అధ్యక్షులు పిడుగు విజయకుమార్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ పఠాన్ కరిముల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు నిత్య విద్యార్థులు

**- జీవితాంతం వైద్య విద్యను నేర్చుకోవాలి**

**- కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్**



**మంగళగిరి మేజర్ న్యూస్ :** వైద్యులు నిత్య విద్యార్థులు వంటి వారని, జీవితాంతం వైద్య విద్యను నేర్చుకుంటూనే ఉండాలని. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ అన్నారు. మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రిలో మంగళవారం జరిగిన ద్వితీయ స్నాతకోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. యువ వైద్య నిపుణుల జీవితాల్లో స్నాతకోత్సవం ఒక నిర్ణయాత్మక క్షణంగా అభివర్ణించారు. అధికారిక విద్య ముగిసినప్పటికీ, వైద్యంలో నేర్చుకోవడం జీవితాంతం ఉండాలని ఆమె నొక్కి చెప్పారు. వైద్యులు సమాజం యొక్క విశ్వాసం, ఆకాంక్షలను కలిగి ఉంటారన్నారు. క్లినికల్ ఎక్సలెన్స్‌ను సానుభూతి, నైతిక అభ్యాసంతో మిళితం చేయాలని సూచించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల ద్వారా భారతదేశ ఆరోగ్య సంరక్షణ రంగంలో సార్వత్రిక ఆరోగ్య కవరేజ్, వైద్య విద్య విస్తరణ, ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ బలోపేతం వైపు సాధించిన పరివర్తనాత్మక పురోగతి ఎన లేనిదని కొనియాడారు. రోగులకు అవసరమైన చికిత్సలకు ఆర్థిక అడ్డంకులను తగ్గించడంలో ఆయుష్మాన్ భారత్ వంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. గ్రాడ్యుయేట్లు సమగ్ర ఆరోగ్య సంరక్షణ, కృత్రిమ మేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. వైద్యులు శారీరక, మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇస్తూనే భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న వైద్యులుగా మారాలని కోరారు. స్నాతకోత్సవ వేడుకను విజయవంతంగా నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె రాష్ట్ర ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తో కలసి 49 మంది ఎంబిబిఎస్ విద్యార్థులు, ఐదు మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, నలుగురు పీడీసీసీ గ్రాడ్యుయేట్లకు పట్టాలను అందజేశారు.



## సమిష్టి కృషితో పార్టీ బలోపేతం



**మంగళగిరి మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ని గ్రామస్థాయి నుండి మరింత బలోపేతం చేసేందుకు అందరం కలసికట్టుగా కృషిచేద్దామని వైఎస్సార్సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి (డివిఆర్),రాష్ట్ర సంస్థాగత యాక్టివిటీ సెక్రటరి వజ్ర భాస్కరరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మంగళగిరి మండలం ఆత్మకూరులోని వైఎస్సార్సీపీ నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ పార్టీ ముఖ్యనాయకులతో, మాజీ కౌన్సిలర్లు, సర్పంచ్లు, ఎంపీటీసీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పార్టీ కార్యాచరణపై, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై కార్యాచరణ దిశానిర్దేశం చేశారు. దొంతిరెడ్డి వేమారెడ్డి



(డివిఆర్), వజ్ర భాస్కరరెడ్డిలు మాట్లాడుతూ రాబోవు స్థానిక ఎన్నికల్లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పార్టీని గెలిపించే దిశగా ప్రతి ఒక్కరు పనిచేయాలని పేర్కొన్నారు. పార్టీ చేపట్టే కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ, గ్రామస్థాయిల్లో పార్టీ పదవులు పొందిన నాయకులంతా కార్యకర్తలకు,ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని తెలిపారు. పార్టీకోసం నిజాయితీగా అంకితభావంతో పనిచేసే ఏ కార్యకర్తకైనా గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు.సమన్వయ సమావేశాల ద్వారా పార్టీని మరింత బలపర్చాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మంగళగిరి పట్టణ, మండల అధ్యక్షులు ఆకురాతి రాజేష్, నాలి వెంకటకృష్ణ. తాడేపల్లి పట్టణ, మండల అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి, అమరా నాగయ్య, దుగ్గిరాల మండల అధ్యక్షులు తాడిబోయిన శివగోపయ్య తదితరులు పాల్గొన్నారు.